

## ఎన్. ఆర్. చంధూరి

పాత్రలు

డిమిట్రీ రాజ్యం పరిపాలిస్తున్న యువరాజు

డాక్టర్ స్ట్రోన్నీ
కలొనల్ గిర్నీ
మేజర్ వాంటీ
కెప్టెన్ షల్
} రాజోద్యోగులు

వేళ : రాత్రి సుమారు పదిగంటలు.

రంగం : రాజాంతఃపురంలోని ఒక గది. కుర్చీలు చిందర వందరగా వుంటాయి. గదికి మధ్యసి వో టేబిలూ, కిటికీవద్ద యింకో టేబిలూ. కిటికీదగ్గరవున్న టేబిలుమీద వైనుబాటిలూ, గ్లాసులూ వుంటాయి. మధ్యని తలుపు.

తెర ఎత్తేటప్పటికి గిర్నీ, వాంటీ, షల్ మాట్లాడుతూంటారు.

గిర్నీ:—యువరాజు అనుమానిస్తున్నాడు. అతని ధోరణి అలా అగుపిస్తున్నది.

షల్:—అనుమానించనీ! పూర్తిగా తెలుసుకుంటా డింకో అరగంటలో.

గిర్నీ:—పటాలం రావడం...ఉత్తరక్షణంలో ఈ పనీ అయిపోవడం...రెండూ ఒకేసారి,

షల్:—(రివాల్వరు కేసులోంచి తీసి, ఊహిస్తూన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ) ఊఁ...యిది చాలు...నా గుండ్లు గురితప్పవ్ !

గిర్నీ:—రివాల్వరెప్పుడూ నాకు ప్రియమైన ఆయుధం కాదు. ఇదిగో ఆకాస్త పనీ దీంతో...(వొరలోంచి కత్తిని పైకి సగందాకా తీసి చిన్ని చప్పుడుతో లోపలికి మళ్లీ తోసేస్తాడు)

వాంటీ:—మనం వాడికి సరియైన పనే చేస్తున్నాం. కాని కుర్రాడుకదా అని నాకు కొద్దిగా జాలేస్తోంది. అదే పెద్దవాడైతేనా?

గిర్నీ:—మనకి ఛాన్సు దొరికినప్పుడే, ఆ ఛాన్సు పోకుండా చూసుకోవాలి. పెద్దవాళ్లయితే పెళ్లీ పెడాకులూ చేసుకొని సంతానాన్ని కంటారు. అప్పుడు కుటుంబాన్ని అంతా నాశనం చెయ్యవలసి వస్తుంది. ఇప్పుడీ కుర్రాణ్ణి చంపేసామా, ఈ వంశవృక్షం ఆఖరు. ప్రిన్సు కారల్ కి నిరాటంకమైన మార్గాన్ని కల్పించినవార మవుతాం.

వాంటీ:—అవును, నిజంగా యిది మనకో గొప్ప ఛాన్సే! కాని దేవుడే ఆ కాస్తపనీ చేసేశాడా...

షేల్:—ఊఁ...ఊఁ వుండు, వుండు. ఇటు వస్తున్నాడు.

(మధ్యనివున్న తలుపమ్మట ప్రిన్సు డిమిట్రీ సాధారణ డ్రస్సులో ప్రవేశిస్తాడు. తిన్నగా రూములోకివచ్చి, సిగరెట్టు కేసులోంచి వో సిగరెట్టు తీసుకుంటూ, ముగ్గురు ఉద్యోగుల వంకా దీర్ఘంగా చూస్తాడు)

డిమిట్రీ:—ఏమైన పనివున్నదా!!!

(వంగి సలాంచేస్తూ వెనక్కి తప్పుకుంటారు. యువరాజు బల్లమీద మధ్యగా కూచుంటాడు. నిరుత్సాహం మొహంలో తాండవిస్తోంటుంది. తలుపుతట్టిన ధ్వని స్ట్రాస్నీ ప్రవేశం)

డిమిట్రీ:—(ఆత్రుతతో) స్ట్రాస్నీ! నిన్ను చూడగలిగాను!

స్ట్రాస్నీ:—ఊఁ...అలాగే అగుపిస్తోంది. అంతఃపురంలోకి రావడానికి నేను పడ్డ చిక్కుల్ని బట్టి పరిశీలిస్తే, తమర్ని ఆరోగ్య విషయమై సందర్శించాలనే మిషతో రాగలిగాను లోపలికి. నా రివాల్వరు లాక్కొన్నారు; ఎందుకని అడగ్గా, కొత్తశాసన మన్నారు.

డిమిట్రీ:—(వికటమైన చిన్ని నవ్వుతో) నేను ధరించే ప్రతి ఆయుధాన్నీ ఏదో ఒకసాకు చెప్పి తీసుకొన్నారు. కత్తేమో పదును పట్టేందుకూ, రివాల్వరేమో క్లీను చేసేందుకూ.

స్ట్రాస్నీ:—(గాబరాతో) అంటే...?

డిమిట్రీ:—అవును, అవును. అదే, నేను బంధింపబడ్డాను. నేను పద్నాలుగో యేట సింహాసనానికి వచ్చినప్పటినుంచీ, అంటే ఈ మూడేళ్లనుంచీ, యిలాంటిక్షణం ఎప్పుడు వస్తుందా అని కనిపెట్టుకు వున్నారు వాళ్లు.

స్ట్రాస్నీ:—తమ స్వంత భటవర్గమో!

డిమిట్రీ:—భటవర్గం!!

స్ట్రాస్నీ:—వారు రాజభక్తి పరాయణులే!!

డిమిట్రీ:—కాకేమి, వారి రాజభక్తి పరాయణత్వం వోగంట ఆలస్యంగా వెల్లడవుతుంది.

స్ట్రాస్నీ:—యువరాజా, తమ రిక్కడ చంపబడేందుకుగాను వుండకూడదు. శీఘ్రంగా.

డిమిట్రీ:—డాక్టర్, కారల్ వంశం రెండు తరాలనుంచి మావంశ వృక్షాన్ని మొదలంట తుంపివేద్దామని ప్రయత్నిస్తోంది. మా వంశానికి నేనే ఆఖరువాణ్ణి. పిచ్చివాడా, వాళ్లు నన్ను వదలి పెడ్తారోయ్! వాళ్లంత తెలివి తక్కువ వాళ్ళా!!

స్ట్రాస్నీ:—అదేమిటి, రాజా, చదరంగం ఆడుతున్నట్టు కూచుని, అంత స్తిమితంగా కబుర్లు చెప్తావ్?

డిమిట్రీ:—(లేచి) డాక్టర్, నీకు తెలీదూ చావంటే నాకెంత అసహ్యమో! పిరికిపందను కాను, బతకాలనే వుంది. యవ్వనంలో జీవితం అనుభవించడానికి ఎంతో యింపుగా వుంటుంది; ఆ యింపుని యిప్పుడే రుచిచూశాను నేను... ...స్ట్రాస్నీ, నువ్వెప్పుడైనా విమానంలో వున్నావా? నేను ఒక్కమారు వున్నాను అక్కడ; ఎంతో రమ్యంగా వుంటుంది సుమా! ప్రపంచకంలో, నేను చూడనివి - యింకా ఎన్ని రమ్యమైన పట్నాలు వున్నాయో! ఉహూఁ...నేను బతకాలి. ఇదిగో, కొద్దిగా ఊహించు...ఇక్కడ

నేను జీవంతో నీతో మాట్లాడుతున్నా...ఇలా ఎన్నో మార్లు మాట్లాడేంలే!...కాని, రేపు, వో దుంగలాటి నౌకరి ఆమూల పడ్డ వో ఎర్రటి మరకని నీళ్లుపెట్టి తుడుస్తూంటాడు. బహుశా ఆమూలే! (వోమూల చూపిస్తాడు)

స్ట్రాగ్నీ:—యువరాజా, తమరిట్లు తడిగుడ్డచే గొంతు పిసికించుకోవడం భావ్యంకాదు వాళ్లు తమర్ని నిరాయుధులుగా చేస్తే, మీకో రసం యిస్తాను. అది పుచ్చుకొని, వాళ్లు తమ దేహాన్ని తాకక పూర్వమే, మరణదేవతని ఆహ్వానించండి.

డిమిట్రీ:—సంతోషం ... ఎందుకులే! .. వాళ్లాపని మొదలెట్టక పూర్వమే నువ్విక్కణ్ణుంచి వెళ్లిపో; వాళ్లు నిన్ను తాకరు. నేను రసాన్ని సేవించను. అదికాదు, స్ట్రాగ్నీ, యింతకు పూర్వం ఎవరూ చంపబడుతూండగా నేను చూడలేదు; యిలాటిది మళ్ళీ సంభవిస్తుందా?

స్ట్రాగ్నీ:—అలా అవుతే అసలు కదలను యిక్కణ్ణుంచి, తమరు యిద్దరు మనుషులు చస్తూండగా చూడవచ్చు.

(శత్రువుల బాంబుధ్వని)

డిమిట్రీ:—అదిగో...వాళ్లింకా ఆగరు... (వోమూలకి పోయి) ఊ ..వచ్చేస్తున్నారు.

స్ట్రాగ్నీ:—(డిమిట్రీ వైపుకి పరుగెత్తి) శీఘ్రం! వో ఉద్దేశం! ఆలస్యం చెయ్యవద్దు. షర్టు గుండీలు విప్పేస్తే సరి! (స్ట్రాగ్నీ షర్టుగుండీలు విప్పేసి గుండెని పరీక్షిస్తూంటాడు. తలుపు చప్పుడవుతుంది. రాజోద్యోగులు ముగ్గురూ ప్రవేశిస్తారు. స్ట్రాగ్నీ 'నిశ్శబ్దం' అన్నట్లు వారి వైపు చెయ్యియూపి సూచిస్తూ, తన పరీక్షని కానిస్తూంటాడు. రాజోద్యోగులు ఒకరివంక యింకోరు తెల్లమొహాల్తో చూసుకుంటారు)

గిర్నీ:—స్ట్రాగ్నీ. దయవుంచి ఈగది వదలి పెట్టి అవతలకి వెళ్తారా? యువరాజుతో మాకు కొద్దిగా పనివుంది. చాలా అర్జంటుపని, డాక్టర్.

స్ట్రాగ్నీ:—(వారివంక చూస్తూ) అయ్యా, నా డ్యూటీ అంతకంటె ఎక్కువైంది. నేను విచారకరమైన నా డ్యూటిల్ని చేస్తూండాలి. మీరందరూ ఈ యువరాజు కొరకు ప్రాణాల్ని అయినా ధారపొయ్యగలిగే ధైర్యవంతులని నాకు తెలుసు. కాని ధైర్యంకూడా సానుకూల పరచలేని కష్టాలు కొన్నివున్నై.

గిర్నీ:—(కంగారుతో) ఏమిటి ఆ మాట్లాడేది, డాక్టర్?

స్ట్రాగ్నీ:—యువరాజు తాను అనారోగ్యంగా వున్నానని నాగురించి కబురంపించాడు. వచ్చాను, పరీక్ష గావించాను. నాది చాలా క్రూరమైన డ్యూటీ .ఇంకా ఆరోజులవరకూ.

(శోషవచ్చినట్లు దగ్గరవున్న కుర్చీలో కూలబడి పోతాడు డిమిట్రీ. రాజోద్యోగులు ఏమీ పాలుపోక ఒకళ్ల వంక యింకోళ్లు చూసుకుంటారు)

గిర్నీ:—నిజంగా? చాలా విచారమైన విషయం చెప్తున్నావ్! పొరబాటు లేదుకదా!

స్ట్రాగ్నీ:—నిస్సందేహంగా.

[మళ్లీ రాజోద్యోగులు ఒకళ్ల నింకోరు చూసుకుంటారు]

గిర్నీ:—అవుతే మనషుని కొద్దిగా ఆపు చెయ్యాలి.

వాంటీ:—(డిమిట్రీతో) ఇది దేవుడి ఆజ్ఞ, రాజా.

డిమిట్రీ:—(నిస్పృహతో) పోండి !

(సలాముల్ని అర్పిస్తూ తప్పుకుంటారు. డిమిట్రీ నెమ్మదిగా తలపైకెత్తుతాడు. అమాంత్రం లేచి, గబగబా తలుపు దగ్గరకి పరుగెత్తి చెవియొగ్గి వింటాడు మళ్లీ వెనక్కి తిరిగివస్తాడు)

డిమిట్రీ:—బతికాను !

స్ట్రోనీ:—(డిమిట్రీ మొహంలోకి చూస్తూ) ...అది పూర్తిగా ఆవేశంకాదు మహారాజా! తమ కళ్ళల్లోకి చూసేటప్పటికి నాకా భావన తట్టింది.

డిమిట్రీ:—నీకేం తద్దేపం, నన్ను బతికించావు. వాళ్లని శంంతల్నిగా చేసేసావు. స్ట్రోనీ; వాళ్లు శంంతలై పోయారు.

స్ట్రోనీ:—(విచారంతో) నేను వాళ్లని శంంతల్నిగా చెయ్యలేదు, ప్రభూ. (డిమిట్రీ స్ట్రోనీ వంక వో నిముషం పాటు దీర్ఘంగా చూస్తాడు) నేను మిమ్మల్ని పరీక్షించి చెప్పిన రిపోర్టు సత్యమైందే! అబద్ధం అణుమాత్రమైనా లేదు.

డిమిట్రీ:—(నెమ్మదిగా) వాళ్లకి చెప్పిందంతా నిజమేనా ?

స్ట్రోనీ:—నిజం, రాజా. ఇంకా ఆరురోజులు కూడా లేదు తమ జీవితశేషం.

డిమిట్రీ:—(విషాదంతో) మరణదేవత నన్ను రెండుసార్లు ఆవేశించింది. (తీక్షణంగా) వాళ్లనే చంపనియ్యక పోయావా ? చావు గురించి కనిపెట్టుకు కూచోడం కంటె చచ్చిపోవడం చాలా బావుండేదే! (వోమారు గదిలో పచారుచేసి) నువ్విప్పుడే వో క్రూరమైన మరణం నుంచి తప్పించుకొనే పంథుని సాకు బహూకరించావు. అంతకంటె ఉత్కృష్టమైన మరణంనుంచి నన్నిప్పుడు తప్పించుకోనీ! నే నో క రా జు ని మరణంగురించి క ని పె ట్టు కొ ని వుండడమా ? ఏదీ, ఆసీసా యిటియ్యి.

(స్ట్రోనీ కొద్దిగా జంకి, తన కేసులోంచి వో సీసా తీసియిస్తాడు)

స్ట్రోనీ:—నాలుగైదు చుక్కలు తమకి కావలసినంతపని చేస్తాయి.

డిమిట్రీ:—సంతోషం. ఇంక డాక్టర్, తుదివందనం. నువ్వు త్వరగా వెళ్లిపో. నాలోవున్న వీరత్వాన్ని నువ్విప్పుడే కొద్దిగా గుర్తించగలిగావు...డాక్టర్, ఎప్పుడూ జ్ఞాపకంవుంచుకో నేను వీరుణ్ణే అని.

(స్ట్రోనీ మోచేతితో మొహాన్ని కప్పుకొని వెళ్తాడు. తలుపుమూసుకుంటుంది. వెళ్లిన వో అరనిముషంవరకూ తలుపువంక చూస్తాడు డిమిట్రీ. వైనుబాటిల్ వున్న టేబిల్‌దగ్గరకి గబగబా వెళ్తాడు. బాటిల్ కార్కు తీస్తాడు. వైను గ్లాసులో పోసుకుందామనే ప్రయత్నంలో వుండగా, వో ఉద్దేశం అతనికి తడుతుంది, వోక్షణం ఆలసిస్తాడు. తలుపుదగ్గరకి వెళ్లి 'గిర్నీ, వాంటీ, షల్' అని పిలుస్తాడు. తొందరగా టేబిల్ దగ్గరకివచ్చి సీసాలోవున్న విషమంతా వైన్ బాటిల్‌లో పోసి, సీసా తనజేబులోకి తోసేస్తాడు. రాజోద్యోగుల ప్రవేశం)

డిమిట్రీ:—(నాలుగు గ్లాసుల్లోనూ వైను పోస్తూ యువరాజు చచ్చాడు...యువరాజుకి జయమగుగాక! (కూచుని) తరతరాల్నుంచీ వచ్చే ఈ తగవు తగులబడి పోవాలి...నా వంశం నాశనమవాలి...కారల్ యువరాజు సింహా

సనాన్ని అధిష్టించాలి ... కారల్ యువరాజుకీజై! ఊం. తాగండయ్యా, మీాకు అవబోయే ప్రభువు యొక్క ఆరోగ్యానికి.



(రాజోద్యోగులు ఒకళ్లని యింకోరు చూసుకుంటూ తాగుతారు)

గిర్ని:—తమ కంటె శౌర్యవంతులైన ప్రభువుల్ని మేం చూడలేం.

డిమిట్రీ:—నిజం, అది ముమ్మాటికీ నిజం. ఇంకో ప్రభువుని మీారు చూడగలిగితే కదా, నా కంటె శౌర్యవంతుడైన ప్రభువుని మీారు చూడడం. చూడండి, నేనెంత బాగా తాగుతున్నానో.

గిర్నీ:—ఏమిటి రాజా! మేమింకో ప్రభువుని చూడనేలేమూ?

డిమిట్రీ:—(లేచి) చూడలేరు. నే నింకో ప్రపంచకానికి నా ఉద్యోగుల్ని ముందర బెట్టుకొని పోతున్నా. మీారు ఈ రాత్రి నన్ను చంపేందుకు వచ్చారు. పాపం!! యువరాజు ఉద్యోగస్తులు ముందర నడవందే నడవడని తెలీదూ?

షల్:—నైన్...ఏమంకలిపాడా?...

(వాంటీ కాళీ సీసాని పరీక్ష చేస్తాడు. షెల్ కాళీ గ్లాసుని వాసన చూస్తాడు.)



గిర్నీ:—హా! విషమిచ్చాడు మనకి! (కత్తివొరలోంచి తీసుకొని డిమిట్రీ ముందుకి వో అడుగు వేస్తాడు. డిమిట్రీ మధ్యనివున్న టేబిల్ కొసని కూచునివుంటాడు)

డిమిట్రీ:—ఊఁ... నీయిష్టం. ఇంకా కొద్దిరోజుల్లో వో జబ్బువల్ల చచ్చిపోవాలి, ఒకటి రెండు నిముషాల్లో విషంవల్ల,—నా చావువిషయమై యింకా కొద్దిశ్రమ తీసుకొన్నావంటే అంతకంటె త్వరగాను (గిర్నీ తూలుతూ కుర్చీలో పడిపోతాడు. పల్ టేబిల్ మీద అడ్డంగా పడిపోతాడు. వాంటీ గోడకి జేర్లగిల బడిపోయి కళ్లు తేలేస్తాడు. బాంబు నినాదాలు వినిపిస్తాయి. డిమిట్రీ కత్తి ఝుళిపిస్తాడు.)

డిమిట్రీ:—ఆహా! దేవుడా—యువరాజునిరక్షించుగాత! (వెర్రిగా నవ్వుతూ) గిర్నీ...మరణం • యింత... గమ్మత్తుగా... ..........

(కిందపడి చచ్చిపోతాడు)